# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 26 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 6 మే 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్




## మీ పిల్లల భవిష్యత్తు కోసం పనిచేస్తున్నాం

### ప్రధాని నరేంద్రమోడీ

న్యూఢిల్లీ, మే 5 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ ఉత్తర్ ప్రదేశ్‌లో ప్రచారం నిర్వహించారు. మరోసారి ప్రతిపక్ష ఇండియా కూటమిని, వంశపారంపర్య రాజకీయాలను టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష కూటమి వారి సొంత కుటుంబ ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని, తాము మాత్రం దేశం యొక్క తరువాతి తరాల మంచి భవిష్యత్తు నిర్మించడానికి పనిచేస్తున్నామని ప్రధాని మోడీ అన్నారు. ఉత్తర్ ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ని ప్రస్తావిస్తూ.. "మాకు పిల్లలు లేరు, మీ పిల్లల కోసం పనిచేస్తున్నాం" అని అన్నారు. మూలాయం సింగ్ యాదవ్ సొంత జిల్లాలో ఆయన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష

## రాజ్యాంగాన్ని రక్షించేది కాంగ్రెస్ పార్టీయే: రాహుల్ గాంధీ



నిర్మల్, మే 5 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఉందని.. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన నిర్మల్‌లో ఆదివారం నిర్వహించిన జన జాతర సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీపై విమర్శలు గుప్పించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని.. పేదల హక్కులను హరించి.. ధనికుల ప్రయోజనాలే ఆ పార్టీ లక్ష్యమని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేస్తామంటే మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని.. పెద్దలకు బీజేపీ రుణమాఫీ చేస్తే మాత్రం ఎవరూ నిలదీయడం లేదని అన్నారు. ఈ ఎన్నికలు 2 సమూహాల మధ్య జరుగుతున్నాయని.. ఓ వైపు రాజ్యాంగాన్ని రక్షించే కాంగ్రెస్, మరోవైపు దాన్ని మార్చే సమూహం ఉందని చెప్పారు. బీజేపీ సంపన్నులకు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేసిందని.. ఆ డబ్బులతో దేశంలోని పేదలకు ఒక్కొక్కరికీ రూ.25 వేలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

### 'పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష'

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేద కుటుంబాలకు ఏడాదికి రూ.లక్ష ఇస్తామని

..మిగతా 2లో





### ఆచితూచి ఓటువేయకపోతే

## రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదం

### సీఎం రేవంత్‌రెడ్డి

తుక్కుగూడ, మే 5 (ప్రభాత ఉదయం): దేశంలో జరుగుతున్న ఎన్నికలు ఆషామాషీ ఎన్నికలు కాదని.. రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదం మెడపై కత్తిలా వేలాడుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్నర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. రిజర్వేషన్లను రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలను ఆదానీ, అంబానీలకు బానిసలుగా మార్చబోతున్నారని ఆరోపించారు.

"విశ్వేశ్వర్ రెడ్డి ఇక్కడి వాడే.. కానీ ఆయన ఉన్నది బీజేపీ వైపు. రిజర్వేషన్ల రద్దుపై ప్రశ్నించిన నాపై ఢిల్లీ పోలీసులతో కేసులు పెట్టించారు. కేసులకు రేవంత్ రెడ్డి భయపడేవాడు కాదు. బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదు%ా% బ్రిటిష్ జనతా పార్టీ. బ్రిటిష్ వారిలాగే మన మధ్య పంచాయితీ పెట్టి రిజర్వేషన్లు రద్దు చేయాలని చూస్తున్నారు. బీజేపీ దేవుడిని అడ్డు పెట్టుకుని ఓట్లు దండుకోవాలని చూస్తోంది. అయోధ్యలో రాముడి ప్రతిష్ఠకు 15 రోజుల ముందే అక్షింతలు పంచి దేవుడిని అవమానించారు. బీజేపీ నేతలకు నేను సవాల్ విసురుతున్నా. నిజంగా రాముడి ప్రతిష్ఠ జరిగాకే అక్షింతలు తెచ్చారని భద్రాద్రి రాముడిపై ప్రమాణం చేయగలరా?, దేవుడంటే మీకు ఓట్లు.. రాముడంటే

..మిగతా 2లో

# బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు ప్రధాని మోదీ గ్యారంటీ



## కాగజ్ నగర్ సభలో అమిత్ షా

కాగజ్ నగర్, మే 5 (ప్రభాత ఉదయం): తెలంగాణలో బీజేపీ ఓటు షేర్ ప్రతి ఎన్నికల్లోనూ పెరుగుతుందని, ఈ లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ 10 కంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధిస్తుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. 2014లో తెలంగాణలో ఒక్క సీటులో గెలవగా, 2019లో 4 స్థానాల్లో గెలిపించారు.. ఇప్పుడు మరిన్ని సీట్లు వస్తాయని డైరీలో రాసిపెట్టుకోవాలన్నారు. కాగజ్ నగర్ లో బీజేపీ నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన అమిత్ షా ప్రసంగించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓవైసీకి భయపడుతాయి.. ఎంఐఎంకు భయపడే బీఆర్ఎస్, కాంగ్రెస్ తెలంగాణను అభివృద్ధి చేయలేదని, రాష్ట్ర అభివృద్ధి కేవలం బీజేపీ వల్లే సాధ్యమని సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో రెండు పార్టీల మధ్యే పోటీ కొనసాగుతోందన్నారు. రెండు విడుతల పోలింగ్ లో ప్రధాని మోదీ ఇప్పటికే సెంచరీ కొట్టారని, మూడో విడుత పోలింగ్ లో దాదాపు 200 సీట్లకు రీచ్ అవుతాం అన్నారు. తెలంగాణలో పోలింగ్ వచ్చే సరికి 250 కి పైగా స్థానాలను దాటేస్తామని అమిత్ షా పేర్కొన్నారు.

అమిత్ షా మాట్లాడుతూ.. 'తెలంగాణలో రెండు పార్టీల మధ్యే పోటీ అని, ఈ ఎన్నికల్లో ఒక వైపు మోదీ ఉంటే మరోవైపు రాహుల్ గాంధీ ఉన్నాడు. 12 లక్షల కోట్ల అవినీతి చేసిన పార్టీ కాంగ్రెస్. పదేళ్ల ప్రధానిగా చేసినా నరేంద్ర మోదీపై అవినీతి మచ్చ కూడా లేదు. ఒకవైపు సిల్వర్ స్పూన్ తో పుట్టిన రాహుల్, మరోవైపు నిరుపేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ఎన్నికల బరిలో నిలిచారు. ఉష్ణోగ్రత పెరిగితే రాహుల్ విదేశాలకు పారిపోతాడు. పేదలకు అండగా నిలిచే మోదీ కావాలా? రాహుల్ బాబా కావాలా?. దేశ వ్యాప్తంగా మోదీనే మళ్లీ రావాలని కోరుకుంటున్నారు.

### కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు

కాంగ్రెస్ నేతలు అయోధ్య రామ మందిరానికి కూడా వెళ్లలేదు. ఓటు బ్యాంకు అనే భయం అందుకు కారణం. వారి ఓటు బ్యాంకు గిరిజనులు, ఆదివాసీలు కాదు. కాంగ్రెస్ నేతల ఓటు బ్యాంకు ఒవైసీ ఓటు బ్యాంకు ఒక్కటే. మేం ఓటు బ్యాంకుకు భయపడే వాళ్లం కాదు. మేం కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు చేస్తే రాజస్థాన్, తెలంగాణ ప్రజలకు దాంతో ఏం పని అని మల్లిఖార్జున ఖర్గే అంటున్నారు. తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం కూడా ప్రాణమిస్తారు. ఉగ్రవాదుల నుంచి విముక్తి కలిగించే పని మోదీ చేస్తున్నారు అని అమిత్ షా అన్నారు.

### మోడీ సర్కార్ వచ్చాక సర్జికల్ స్ట్రైక్

'సోనియా, మన్మోహన్ సర్కార్ ఉన్నప్పుడు ఆలియా, మాలియా, జమాలియా ఇంకెవరెవరో వచ్చి మనపై

..మిగతా 2లో



## బీఆర్ఎస్ గెలిస్తేనే జగిత్యాల జిల్లా ఉంటుంది

### జగిత్యాల రోడ్ షోలో కేసీఆర్

జగిత్యాల, మే 5 (ప్రభాత ఉదయం): జగిత్యాల జిల్లాను కాంగ్రెస్ ప్రభుత్వం తీసేస్తామంటుందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. జగిత్యాలలో కేసీఆర్ రోడ్ షో నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఎన్నో దశాబ్దాల కల జగిత్యాల జిల్లా అని తెలిపారు. కానీ జగిత్యాల జిల్లాను ఈ ప్రభుత్వం తీసేస్తామంటుందన్నారు. జగిత్యాల జిల్లాగా ఉండాలంటే నిజామాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ ప్రాంత రైతుల బాధ తనకు తెలుసు అని చెప్పారు. వరద కాలువను రిజర్వాయర్‌గా చేసుకుని చెరువులు నింపుకున్నట్లుగా తెలిపారు. ఈ ప్రభుత్వం 5 నెలల్లో వరద కాలువను ఎండబెట్టిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. అడ్డగోలు హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపించిందని ధ్వజమెత్తారు. అచ్చేదిన్ రాలె కానీ సచ్చే దిన్ వచ్చింది అన్నారు. "మోడీ హయంలో ఏ వర్గానికి న్యాయం జరగలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను మోసం చేసింది. 9 సంవత్సరాలుగా నిర్విరామంగా వచ్చిన నీళ్లు, కరెంట్ ఎక్కడికి పోయాయి. రాష్ట్రం నుంచి నలుగురు బీజేపీ ఎంపీలు గెలిచి నాలుగు రూపాయలు కూడా తేలేదు. సబ్ కా వికాస్ జరగలేదు కానీ సబ్ కా సత్యనాష్ జరిగింది. ఎంపీ అరవింద్ నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎన్ని నిధులు తెచ్చారు. రాష్ట్రంలో 3 కోట్ల టన్నుల వడ్లు పండించాము కానీ మోడీ కొనలేదు. నూకలు తినుమన్న నూకరాజు మోడీ. మోడీకి ఎందుకు ఓటు వేయాలి. గోదారి నీళ్లను మోడీ ఎత్తుకపోతే ఈ సీఎం మాట్లాడడం లేదు." అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

## ప్రజ్వల్ రేవణ్ణకు 'బ్లూ కార్నర్' నోటీస్ జారీ



బెంగళూరు, మే 5 (ప్రభాత ఉదయం): కర్ణాటకతో పాటు దేశవ్యాప్తంగా మాజీ ప్రధాని దేవెగౌడ, మాజీ జేడీఎస్ నేత ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్ స్కాండల్ సంచలనంగా మారింది. పదుల సంఖ్యలో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వీడియోలు వెలుగులోకి వచ్చాయి. రేవణ్ణ కుటుంబానికి కంచుకోటగా ఉన్న హసన్ జిల్లాలో ఈ వీడియోలు వైరల్‌గా మారాయి. ఈ పరిణామం తర్వాత ప్రజ్వల్ రేవణ్ణ ఇండియా నుంచి జర్మనీ వెళ్లాడు. ఇదిలా ఉంటే ప్రజ్వల్ రేవణ్ణతో పాటు అతని తండ్రి హెచ్‌డీ రేవణ్ణలపై వారి ఇంట్లో పనిచేస్తున్న 47 ఏళ్ల మహిళ లైంగిక వేధింపుల కేసు నమోదు చేసింది. ఈ ఉదంతంపై ఇప్పటికే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తోంది. మరోవైపు మహిళ కిడ్నాప్ కేసులో నిన్న హెచ్‌డీ రేవణ్ణను సిట్ అరెస్ట్

..మిగతా 2లో



### ఈనెల 9లోపు

## రైతు భరోసా డబ్బులు

### సీఎం రేవంత్ రెడ్డి

నిర్మల్, మే 5 (ప్రభాత ఉదయం): నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జన జాతర బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పార్లమెంట్ చరిత్రలో ఇప్పటి వరకు

..మిగతా 2లో

## పోలింగ్ సరళిని పరిశీలించేందుకు 23 దేశాల నుండి 75 మంది ప్రతినిధులు



న్యూఢిల్లీ, మే 5 (ప్రభాత ఉదయం): ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో 'లోక్‌సభ ఎన్నికల'లో జరిగే అతిపెద్ద పండుగను చూసేందుకు 23 దేశాల ఎన్నికల నిర్వహణ సంస్థలతో సంబంధం ఉన్న 75 మంది అంతర్జాతీయ ప్రతినిధులు ఇండియాకు వచ్చారు. ఈ విషయాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. వార్తా సంస్థతో మాట్లాడుతూ, "మా ఆహ్వానం మేరకు, 23 దేశాల నుండి ఎన్నికల నిర్వహణ సంస్థలతో సంబంధం ఉన్న 75 మంది అంతర్జాతీయ ప్రతినిధులు మా ఎన్నికలను చూసేందుకు ఇక్కడకు రావడం చాలా సంతోషం మరియు సంతృప్తిని కలిగించే విషయం." అని పేర్కొన్నారు. "వివిధ దేశాల నుండి దాదాపు పది మంది

..మిగతా 2లో

# ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష



మొదటి పేజీ తరువాయి...

రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. 'మహిళలకు ఆర్థిక సాయం అందిస్తాం. దేశంలో నిరుద్యోగ సమస్య తీరుస్తాం. ప్రతి గ్యాడ్యుయేట్ కు ఉద్యోగం కల్పిస్తాం. 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి చూపిస్తాం. ఓ ఏడాది శిక్షణతో పాటు రూ.8,500 భృతి అందిస్తాం. అటవీ భూములపై మొదటి హక్కులు ఆదివాసులవే. ఆ భూ సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరిస్తాం. కులగణన, ఆర్థిక సర్వే చేస్తాం. ప్రస్తుతం ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితి ఎత్తేస్తాం. ఉపాధి హామీ వేతనాన్ని రూ.400కు పెంచుతాం.' అని రాహుల్ గాంధీ హామీలు ఇచ్చారు. బీజేపీ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తోందని రాహుల్ మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మట్టుబెట్టేందుకు చూస్తోందని ధ్వజమెత్తారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని రాహుల్ అన్నారు.



## ఆచితూచి ఓటు వేయకపోతే రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

మీకు సీట్లు.. హనుమాన్ అంటే మీకు అధికారం కావొచ్చు.. కానీ మాకు రాముడు అంటే నమ్మకం. రాముడికి నమ్మిన బంటు హనుమంతుడిలా మేముంటాం. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి%ొ% అలాంటివారే నిజమైన హిందువులు." అని రేవంత్‌రెడ్డి తెలిపారు. "తెలంగాణ తల్లిని అడ్డుపెట్టుకుని పదేళ్ల కేసీఆర్ దోచుకున్నారు. తండ్రి గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. కొడుకు జన్వాడలో వెయ్యి కోట్లతో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. టీవీలు, పేపర్లు పెట్టుకున్నారు. వేల కోట్లు సంపాదించుకున్నారు. తెలంగాణ తల్లిని అడ్డుపెట్టుకుని దోచుకున్నోడు ఒకడైతే%ొ% రాముడిని అడ్డు పెట్టుకుని దేశాన్ని కొల్లగొట్టి ఆదానీ, అంబానీలకు లక్షల కోట్లు దోచి పెట్టినవాడు ఇంకొకడు. మీకు దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు ఎప్పుడైనా గుర్తొచ్చారా? , నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారా?, ఏం చేశారని బీజేపీకి ఓటు వేయాలి. తెలంగాణ రాష్ట్రాన్ని అవహేళన చేసిన మోడీకి తెలంగాణలో ఓటు అడిగే హక్కు లేదు. గ్యారంటీలు అమలు చేయలేదని కేటీఆర్ అంటున్నారు. కేటీఆర్ చీరకట్టుకుని ఆర్టీసీ బస్సు ఎక్కు.. నిన్ను కండక్టర్ టికెట్ అడిగితే మేము గ్యారంటీలు అమలు చేయనట్లే. టికెట్ అడగకపోతే గ్యారంటీలు అమలు చేసినట్లు. 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. తెలంగాణకు బీజేపీ ఇచ్చింది.. మోడీ తెచ్చింది ఏమీ లేదు.. గాడిద గుడ్డు తప్ప." అని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పుట్టిన రోజు ను పురస్కరించుకుని కేక్ కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ తోలుకంటి ప్రేమదాస్ గౌడ్, టి. రాము గౌడ్‌లు

## జయ దుర్గాదేవి ఆలయం లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు

బుద్వేల్, మే5(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఆదివారం మైలార్ దేవుపల్లి డివిజన్ దుర్గానగర్ లో గల శ్రీ జయ దుర్గ దేవి దేవాలయంలో కేక్ కట్ చేశారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ టీ ప్రేందాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు టి ప్రేమ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రకాష్ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రకాష్ అన్న యువసేన అధ్యక్షుడు టి రాము గౌడ్ , పార్టీ మైలార్ దేవుపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కుమార్, యువత అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్ , నాయకులు డి రమేష్ ముదిరాజ్, రాజేష్ యాదవ్, కె యాదగిరి, ఎం వెంకటేష్, లక్ష్మిరాజ్, వజ్రమ్మ, భూదేవి, రాజు ముదిరాజ్, సనా హుల్లా, అతాహుల్ల, ఫహీమ్, గట్టయ్య, బి శ్రీనివాస్, లక్ష్మా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు ప్రధాని మోదీ గ్యారంటీ

మొదటి పేజీ తరువాయి...

దాడులు చేసేవారు. కానీ ప్రధాని మోదీ సర్కార్ వచ్చాక సర్జికల్ స్ట్రైక్ జరిగింది. ప్రధానిగా ఉన్నది మన్మోహన్ కాదు మోదీ అని వాళ్లకు అప్పుడు అర్థమైంది. కరోనా టైంలో ఉచితంగా వ్యాక్సిన్ ఇస్తే ఎవరూ వేసుకోవద్దు అని రాహుల్ అన్నాడు. కానీ రాహుల్, ప్రియాంక గాంధీ ఎవరికీ కనిపించకుండా చీకట్లో వ్యాక్సిన్ వేసుకున్నారు. రిజర్వేషన్లను రద్దు చేస్తామని ఫేక్ వీడియోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్వార్డ్ చేశాడు. రిజర్వేషన్లు రద్దు చేసేది లేదని మోదీ గ్యారంటీగా చెబుతున్నా. పదేండ్లు బీఆర్ఎస్ అవినీతి జరిగిందిఇప్పుడు కాంగ్రెస్ అవినీతి చేస్తోంది. ఇప్పుడు కాంగ్రెస్ తెలంగాణను ఏటీఎంగా మార్చుకుంది. అంబేద్కర్ ప్రాణహిత ప్రాజెక్టును పూర్తి చేయలేదు. నిరుద్యోగం పెరిగిపోయింది. గతంలో పేపర్ ఫ్యాక్టరీ ఉండేది, అది కూడా మూతపడిందని' అమిత్ షా అన్నారు.

కాంగ్రెస్ పార్టీ మతపరమైన రిజర్వేషన్లు ఇవ్వడాన్ని అమిత్ షా తప్పుపట్టారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి గిరిజనులు, ఆదివాసీ, దళితుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. గిరిజనులు, ఆదివాసీలు, దళితుల రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు పంచుతోంది. తాము అధికారంలోకి వస్తే ట్రిపుల్ తలాక్ ను తిరిగి అమలు చేస్తామని రాహుల్ అంటున్నాడు. ముస్లిం పర్సనల్ లా ఆధారంగా పాలన చేయాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ నిర్వహించలేదు కానీ బీజేపీ ప్రతి ఏటా అధికారికంగా నిర్వహిస్తుందని గుర్తుచేశారు.

## ప్రజ్వల్ రేవణ్ణకు 'బ్లూ కార్నర్' నోటీస్ జారీ

మొదటి పేజీ తరువాయి...

చేసింది.ఇదిలా ఉంటే డిప్లొమాట్ పాస్‌పోర్టుపై ప్రజ్వల్ రేవణ్ణ జర్మనీకి వెళ్లాడు. ఇతడిని రప్పించేందుకు ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వం లుక్ ఔట్ నోటీసులు జారీ చేసింది. తాజాగా 'బ్లూ కార్నర్ నోటీస్' జారీ చేసినట్లు కర్ణాటక హోం మంత్రి జి పరమేశ్వర అన్నారు. అతను ఎక్కడ ఉన్నాడో సిట్ కనుక్కుంటుందని, ఆ తర్వాత అతను ఇక్కడికి తీసుకురాబడుతారని చెప్పారు. ప్రజ్వల్ రేవణ్ణపై అత్యాచారం కేసు నమోదు చేసినట్లు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య చెప్పారు. బ్లూ-కార్నర్ నోటీసు అనేది వాంటెడ్ వ్యక్తులు లేదా నేరస్థుల గురించి సమాచారాన్ని ప్రపంచవ్యాప్తంగా పంచుకోవడానికి ఉపయోగించే హెచ్చరిక. ఈ వ్యవస్థ ద్వారా దేశాల మధ్య నేరస్థుల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవచ్చు. ఇంటర్‌పోల్ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, బ్లూ కార్నర్ నోటీసులు క్రిమినల్ విచారణలో ఒక వ్యక్తికి సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తాయి. ఒక వ్యక్తి యొక్క నేర చరిత్ర వివరాలు పొందడంతో పాటు తప్పిపోయిన వ్యక్తిని గుర్తించడానికి ఈ నోటీసులు ఉపయోగపడుతాయి. సీబీఐ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. రెడ్, ఎల్లో, బ్లూ, బ్లాక్, గ్రీన్, ఆరెంజ్, పర్పుల్ వంటి వివిధ రకాల నోటీసులు ఉంటాయి. ఇందులో రెడ్ కార్నర్ నోటీసులు నిందితుడిని అరెస్ట్ చేయాలని కోరుతాయి. నేరారోపణ దాఖలు చేయడానికి ముందు లేదా తర్వాత బ్లూ కార్నర్ నోటీసులు వస్తాయి. ప్రస్తుతం ప్రజ్వల్ జర్మనీలో ఉండటంతో ఆయనను రప్పించే పనిలో అధికారులు ఉన్నారు.

## ఈనెల 9లోపు రైతు భరోసా డబ్బులు

మొదటి పేజీ తరువాయి...

మహిళలకు అవకాశం దక్కలేదు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ గోండు మహిళకి అవకాశం ఇచ్చింది.. కొమరం భీమ్ స్ఫూర్తితో ఆత్రం సుగుణని గెలిపించాలని కోరుతున్నాను అని చెప్పుకొచ్చారు. రైతు బంధు పడలేదని బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అంటున్నారు.. ఈనెల 9వ తేదీ లోపు రైతు భరోసా డబ్బులు పూర్తిగా అకౌంట్స్ లో పడుతుంది అని ఆయన పేర్కొన్నారు. ఇక, రైతు రుణమాఫీపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.. ఇప్పటికే 5 గ్యారంటీలను అమలు చేశాం.. కేసీఆర్ ఆరు గ్యారంటీలు అమలు కాలేదు అంటున్నాడు అని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇక, కేటీఆర్ చీర కట్టుకుని బస్సు ఎక్కితే తెలుస్తుంది%ొ% ఆరు గ్యారంటీలు అమలయ్యాయో లేదో తెలుస్తుంది అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మేము రుణమాఫీ చేస్తే, ఉపాధి హామీ పనులు ఇస్తే ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారు బీజేపీ నేతలు అంటున్నారు. మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే.. పేదల బతుకులు ఆగం అవుతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే, దేశంలోని ప్రభుత్వ సంస్థలను అన్నింటినీ బీజేపీ అమ్మేస్తుందని ఆయన విమర్శించారు.

## పోలింగ్ సరళిని పరిశీలించేందుకు 23 దేశాల నుండి 75 మంది ప్రతినిధులు

మొదటి పేజీ తరువాయి...

ఛైర్‌పర్సన్‌లు, ప్రధాన ఎన్నికల కమిషనర్‌లు ఇండియాకు వచ్చారు. వారు ఐదు నగరాలు, ఐదు రాష్ట్రాలకు వెళుతున్నారు. అక్కడ పోలింగ్ బూత్‌లను సందర్శించి భారతదేశంలో ప్రజాస్వామ్య పండుగను ఎలా జరుపుకుంటున్నారో చూస్తారన్నారు" రాజీవ్ కుమార్. మరోవైపు.. ఓటర్లు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల కమీషనర్ తెలిపారు. ఓటు ప్రతి ఒక్కరి హక్కు, ప్రతి ఒక్కరి బాధ్యత, తాము ప్రజలకు పదేపదే విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. అయితే.. రెండు దశల్లో ఓటింగ్ శాతం 66 శాతం కంటే ఎక్కువే నమోదైంది. అయితే మూడో దశ, తదుపరి దశల్లో అది కూడా దాటుతుందని రాజీవ్ కుమార్ చెప్పారు. ఇంటర్నేషనల్ ఎలక్షన్ విజిటర్స్ ప్రోగ్రామ్ సంస్థ ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించడాన్ని ఎన్నికల సంఘం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో.. భూటాన్, మంగోలియా, ఆస్ట్రేలియా, మడగాస్కర్, ఫిజీ, కిర్గిజ్ రిపబ్లిక్, రష్యా, మాల్దీవులు, ట్యునీషియా, సీషెల్స్, కంబోడియా, నేపాల్, ఫిలిప్పీన్స్, శ్రీలంక, జింబాబ్వే, బంగ్లాదేశ్ వంటి 23 దేశాలు పాల్గొంటున్నాయి. కజకిస్తాన్, జార్జియా, చిలీ, ఉజ్బెకిస్తాన్, మాల్దీవులు, పాపువా న్యూ గినియా మరియు నమీబియా నుండి వివిధ ఎన్నికల నిర్వహణ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 75 మంది ప్రతినిధులు పాల్గొంటారు.

## కాంగ్రెస్ నాయకుడు మక్బూల్‌ను హత్య చేసిన వ్యక్తి కోసం తొమ్మిది బృందాలతో పోలీసుల గాలింపు చర్యలు

బుద్వేల్, మే5(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఇంద్ర నగర్ లో శనివారం సాయంత్రం కాంగ్రెస్ నాయకున్ని దారుణంగా హత్య చేసిన నిందితుని కోసం తొమ్మిది పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఎస్ఓటి నుంచి మూడు టీంలు, లా అండ్ ఆర్డర్ పోలీసులు ఆరు టీములుగా విడిపోయి మక్బుల్ ను హత్య చేసిన నిందితుడు అంజద్ కోసం గాలిస్తున్నట్లు అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఇంద్రానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కూర్చున్న మక్బుల్ , మనోజ్ కుమార్ లపై అదే బస్తికి చెందిన అంజద్ (45) కత్తులతో దాడి చేయగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మద్బుల్( 55 ) మరణించాడు. మనోజ్ ఎడమ చేయికి తీవ్ర కత్తిపోట్లు జరగగా ఆయన నానల్ నగర్ లోగల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రక్తం చాలా పోవడంతో మనోజ్ కుమార్ నీరసంగా ఉన్నట్లు తెలిసింది. శనివారం హత్యకు గురైన మక్బూల్ సమాధి కార్యక్రమాలు ఆదివారం సాయంత్రం ఇంద్రానగర్ స్మశాన వాటికలో పోలీసు బందోబస్తు మధ్య జరిగాయి.



లంగర్ హౌస్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మనోజ్ కుమార్

### రోడ్డున పడ్డ కుటుంబం :

కాంగ్రెస్ నాయకుడు మక్బుల్ హత్యకు గురి కావడంతో ఆయన కుటుంబం రోడ్డున పడినట్లయింది. మక్బుల్ కు భార్య నూర్జహా బేగం(45) తో పాటు నలుగురు కుమార్తెలు సారా, అమీనా, బషీరా, ఆఫ్రా ల తోపాటు ఒక కుమారుడు నెహాద్(19) ఉన్నారు. తండ్రి హత్యకు గురి కావడంతో పిల్లలు , భర్త మరణించడంతో భార్య బోరున విలపిస్తున్నారు.

### కాంగ్రెస్ పార్టీ , ప్రభుత్వం ఆదుకోవాలి :

కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడుగా ఉన్న మక్బుల్ హత్యకు గురి కావడంతో ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మక్బుల్ కు వివాహం కానీ ముగ్గురు కుమార్తెలు ఉన్నారని వారి వివాహాలకు కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. ఒక కుమారుడు ఉన్నడని అతని చదువులకు ప్రభుత్వమే సహాయం చేయాలన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు వేయాలి

వార్డు కమిటీ మాజీ సభ్యురాలు, రాజేంద్రనగర్ డివిజన్

బుద్వేల్, మే5(ప్రభాత ఉదయం) : ఓటు వజ్రాయుధం లాంటిది. పేదలు సంపన్నులు అనే తేడా లేకుండా ఓటు హక్కు భారతదేశంలో నివసిస్తున్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించింది. ఓటు హక్కును సామాన్యులకు, ప్రజలందరికీ కల్పించడానికి వెనుక ఎన్నో త్యాగాలు ఉన్నాయి. మే 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు పోలింగ్ స్టేషన్ లకు వచ్చి తమకు నచ్చిన వాళ్ళకి ఓటు వేయాలి. నూటికి నూరు శాతం పోలింగ్ జరిగినప్పుడే సరైన నాయకున్ని ఎన్నుకున్నవారమవుతాం. యువత, మహిళలు, పురుషులు ప్రతి ఒక్కరు ఓటు వేయాలి.

అప్పారెడ్డి గూడెం మాధవి





## అన్నార్తుల ఆకలి తీరుస్తున్న ధర్మగిరి

శంషాబాద్, మే 5 (ప్రభాత ఉదయం): శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ప్రముఖ ఆలయం శ్రీ ధర్మగిరి సాయిబాబా ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం వలన అన్నార్తులకు కడుపునిండ భోజనం లభిస్తుంది. దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ ధరణి మాత. ఆలయ ఫౌండర్ ట్రస్ట్ శివ సాయి దత్తు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో అనేకమందికి కడుపునిండా భోజనం పెడుతున్నారు. ఇక్కడికి అశేషంగా తరలివస్తున్న భక్తులతో పాటు ఆకలితో అలమటిస్తున్న అనేకమంది ఇక్కడికి వచ్చి తమ ఆకలిని తీర్చుకుంటున్నారు. ఆలయ ట్రస్ట్ లు అన్నదాన కార్యక్రమానికి చేయూతనిస్తున్న వారు కలకాలం చల్లగా ఉండాలని జీవిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

## ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్

బుద్వేల్, మే5(ప్రభాత ఉదయం) : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ కోరారు. ఓటు ప్రజాస్వామ్య దేశంలో ఎంతో విలువైన దన్నారు. మంచి పరిపాలకులను ఎన్నుకోవాలంటే ఓటర్లందరు వందకు వంద శాతం తమ ఓటు హక్కును వినియోగించుకొని సుపరిపాలన అందే విధంగా చూడాలన్నారు. మే 13న సెలవు దినం ఉంటుందని 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వేయడానికి వారి వారి పోలింగ్ బూత్ లకు రావాలన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఓటు వేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందన్నారు.



# దేశ ప్రధాని నరేంద్ర మోడీ పట్ల ప్రజలకు పూర్తి విశ్వాసం

## శక్తి కేంద్రం ఇంచార్జ్ రాచూరి రాజశేఖర్

### చేవెళ్లలో కమల వికాసం తథ్యం

రాజేంద్రనగర్, మే 5(ప్రభాత ఉదయం) దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ 10 ఏళ్ల పాలన పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వాన్ని గెలిపించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అత్తాపూర్ డివిజన్ లాల లజపత్ రాయ్ శక్తి కేంద్రం బీజేపీ ఇన్చార్జి రాచూరి రాజశేఖర్ ఆదివారం లాలా లజపతిరాయ్ శక్తి కేంద్రం ఇంచార్జ్ రాచూరి రాజశేఖర్ ఆద్వర్యం లో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం రాచూరి రాజశేఖర్ మాట్లాడుతూ... ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల నుండి బీజేపీ పట్ల విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రజల గుండెల్లో మోడీ దేశానికి చేసిన మేలు అభివృద్ధి రామ మందిరం, ఆర్టికల్ 370, సి ఎ ఏ, ఉజ్వల యోజన, ఆహార భద్రత, కరోనా వాక్సిన్, కిసాన్ ఫసల్ యోజన, ఇలా అనేకమైన పథకాలు ప్రవేశపెట్టిన మోడీ కాక ఎవరికి ఓటు వేస్తామని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు రందీర్ సింగ్ ,దుర్గా ప్రసాద్, సంతోష్ ,కొలేకర్ రామమూర్తి, చరణ్, ప్రసాద్ ,సంతోష్ వర్మ, లక్ష్మీనారాయణ, సంజయ్ జాదవ్, బాలాజీ రావు, ప్రశాంత్, మంకర్ మల్లికార్జున్, రవి ,అప్ప బాబు రావు నరేందర్ రెడ్డి ,సుందర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తేజస్వి కాలనీలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న రాచూరి రాజశేఖర్

# ప్రజాసేవకే జీవితం అంకితం



మాజీ మంత్రి సబితా రెడ్డి కి పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న చేవెళ్ల ఎంపీ బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వరి ముదిరాజ్, శాసనమండలి మాజీ చైర్మన్ కే స్వామి గౌడ్



సబితా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కాసాని జ్ఞానేశ్వర్ కుమారుడు



మాజీ మంత్రి సబితా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు, జర్నలిస్టులు

## మాజీ మంత్రి సబితా రెడ్డి

### సబితారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, తొలి శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్

రాజేంద్రనగర్, మే 5 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర తొలి విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల మాజీ మంత్రి సబితా రెడ్డి స్వగృహానికి చేవెళ్ల ఎంపీ బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వరి ముదిరాజ్, తొలి శాసనమండలి చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్, ప్రభాత ఉదయం మేనేజింగ్ డైరెక్టర్ మేకల దామోదర్ రెడ్డి, టి యు డబ్ల్యు జె సీనియర్ నాయకులు అప్పారెడ్డిగూడెం భీమయ్య, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్త రాజశేఖర్ రెడ్డిలు మా మంత్రి సబితా రెడ్డి చేత కేక్ కట్ చేయించి పూల మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... స్వర్గీయ ఇంద్రారెడ్డి స్ఫూర్తితో ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ ప్రజా జీవితమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. హోం మంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, శాసన సభ్యురాలుగా తాను ఎల్లవేళలా సామాన్యులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సేవలు అందించడమే తన ఆశయమన్నారు. మాజీ మంత్రి సబితా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజేంద్రనగర్ సర్కిల్ సీనియర్ టిఆర్ఎస్ నాయకులు డి రమేష్ ముదిరాజ్, పులిగిల్ల రమేష్ చారి, మాదూరి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ వర్గాల చందు, తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి: సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 5 (ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్ లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గాల్లో ఈ నెల 6 వ తేదీన జరిగే కేటీఆర్ రోడ్ షో, కార్నర్ మీటింగ్ లను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ ఆర్టీఏ ఆఫీస్ దగ్గర,సాయంత్రం 6 గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి గణేష్ నగర్ చౌరస్తా వద్ద,మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో బడంగ్ పేట్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయంత్రం 7 గంటలకు రోడ్ షో కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, అభ్యర్థి,కార్పొరేటర్లు,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కేటీఆర్ పాల్గొంటారని విజయవంతం చేయాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ బస్ యాత్రలకు విశేష స్పందన వస్తుందని,గ్రేటర్ పరిధిలో కేటీఆర్ ప్రచారానికి కూడా అన్యుహ స్పందన వస్తుందని మాజీ మంత్రి పేర్కొన్నారు.చేవెళ్ల పార్లమెంట్ లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని అన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సబితా రెడ్డి

## నేడు జరిగే కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

శంషాబాద్, మే 5( ప్రభాత ఉదయం) బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని , రాజేంద్రనగర్, మహేశ్వరం. శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో సోమవారం జరిగే కేటీఆర్ రోడ్ షో, కార్నర్ మీటింగ్ లను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని కొండాపూర్ ఆర్టీఏ ఆఫీస్ దగ్గర,సాయంత్రం 6 గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి గణేష్ నగర్ చౌరస్తా వద్ద,మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో బడంగ్ పేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయంత్రం 7 గంటలకు రోడ్ షో కార్నర్ మీటింగ్ లలో పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,,కార్పొరేటర్లు,ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కేటీఆర్ పాల్గొంటారని తెలిపారు. రోడ్ షో కార్నర్ మీటింగ్లను విజయవంతం చేయాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా కేసీఆర్ బస్ యాత్రలకు విశేష స్పందన వస్తుందని,గ్రేటర్ పరిధిలో కేటీఆర్ ప్రచారానికి కూడా అన్యుహ స్పందన వస్తుందని ఆమె పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ జ్ఞానేశ్వర్ ముదిరాజును గెలిపించి బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.



కళా రత్న,కవి వేణు వందనము కు ఉత్తమ కవి పురస్కారం అందజేస్తున్న సినీ నటుడు సుమన్

## ఉత్తమ కవిగా పురస్కారం అందుకున్న కళా రత్న వేణు వందనం

రాజేంద్రనగర్, మే 5(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవాని కాలనీకి చెందిన, మాజీ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగి కళారత్న వేమువందనంకు ఉత్తమ కవిగా పురస్కారం లభించింది. నగరంలోని త్యాగరాయ గాన సభలో ప్రపంచ పత్రికా దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో "పత్రికా ప్రాముఖ్యత" అంశంపై నిర్వహించిన జాతీయ కవి, సమ్మేళనంలో ఉత్తమ కవిగా, పురస్కారం ముఖ్య అతిథులు, సినీ సీరో, కరాటె లెజండర్, నటకేసరి డాక్టర్ సుమన్, తల్వార్, సినీ దర్శకులు శ్రీ చంద్ర భమేష్, కూచపూడి నాట్య గురువు , కళారత్న లయన్ డాక్టర్ యస్ పి భారతి చేతుల మీదుగా స్వీకరించారు. ఈ పురస్కారం అందుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.



మాజీ మంత్రి సబితా రెడ్డి కి పుష్పగుచ్చం అందజేస్తున్న శంషాబాద్ మండలం సీనియర్ జర్నలిస్ట్ నాయకులు

## సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు

శంషాబాద్, మే 5( ప్రభాత ఉదయం) రాష్ట్ర హెూం శాఖ మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు ఆమెను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ పాత్రికేయుడు బొడ్డు మనోహర్, ప్రభాత ఉదయం దినపత్రిక ఎడిటర్ కోట్ల చంద్రకాంత్, రంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్ ఆమెను చేవెళ్ల నియోజకవర్గం లోని కౌకుంట్ల గ్రామంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సంక్షేమం కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న సబితా ఇంద్రారెడ్డి ఇలాంటి మరెన్నో పుట్టినరోజు వేడుకలను అభిమానులు ప్రజల మధ్యన జరుపుకోవాలని ఆకాంక్షించారు.



ఇంటింటికి తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు అడికె రాజు

## కొండా గెలుపు చేవెళ్ల అభివృద్ధికి మలుపు

### బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు అడికె రాజు

రాజేంద్రనగర్, మే 5(ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ మలుపు అని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడికె రాజు అన్నారు. ఆదివారం మైలార్ దేవ్ డివిజన్ పరిధిలోని ఉదయం ఆపో్క కాలనీ లో చేవెళ్ల ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో బిజెపిని గెలిపించాలని ఓటర్లను ఆయన బిజెపి సీనియర్ నాయకులు సం రెడ్డి ప్రమోద్ రెడ్డితో కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా అడికె రాజు మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత పదేళ్లలో దేశ ప్రగతి కోసం చేసిన కార్యక్రమాలు, పేద ప్రజల సంక్షేమ పథకాల పట్ల పూర్తిగా విశ్వాసంతో భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు శంకర్ యాదవ్, శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా డ్రైనేజీ సమస్యను బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పట్టించుకోవడం లేదు

### ఇంటి టాక్స్, శివరేజి టాక్స్ వసూలు పై ఉన్న శ్రద్ధ మా సమస్య పరిష్కారానికి లేదు

### అధికారులపై మండిపడ్డ బాధితుడు



కిస్మత్పూర్ లో ఇంట్లోకి డ్రైనేజీ చేరిన దృశ్యం

బండ్లగూడ, మే5(ప్రభాత ఉదయం) బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ కు చెందిన కుమ్మరి మోహన్ కుమార్ మా ఇంట్లోకి డ్రైనేజీ వస్తుందని ఈ సమస్యను పరిష్కరించండి అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఇంట్లోకి వస్తున్న డ్రైనేజీ నీటి సమస్యను అరికట్టాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో పాటు సానిటేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కిస్మత్పూర్ కు చెందిన కుమ్మరి మోహన్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . నడిచేందుకు సైతం వీలు కాకుండా డ్రైనేజీ నీరంతా ఇంట్లోకి చేరడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. డ్రైనేజీ నీటితో పిల్లాపాపలతో ఉండలేక అస్వస్థతకు గురవుతున్నామని తమకు ఏమైనా జరిగితే అందుకు కార్పొరేషన్ కమిషనర్ బాధ్యత వహించాలన్నారు. వివరాల ప్రకారం ... కిస్మత్పూర్ లో 2005వ సంవత్సరంలో కుమ్మరి మోహన్ కుమార్ ఇంటిని నిర్మించుకున్నాడు. నాటి గ్రామ కార్యదర్శి ఇంటి నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. ఇంటిని నిర్మించి కుటుంబ సభ్యులతో నివసిస్తున్నాడు. తన డ్రైనేజీ నీరు వెళ్లేందుకు అప్పటి పంచాయతీ ఆధ్వర్యంలో వేసిన డ్రైనేజీ పైప్ లైన్ లో కనెక్షన్ కలిపి మురుగునీరు వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేసుకున్నాడు. ఈ ఇంటి పక్కనే 2014 సంవత్సరంలో రాజు గౌడ్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణాన్ని చేపట్టాడు. నాడు వాస్తు పేరిట మురుగునీరు వెళ్లేందుకు కుమ్మరి మోహన్ కుమార్ కాంపౌండ్ వాల్ పక్కనే ఉన్న మోహన్ వేయించిన డ్రైనేజీ పైప్లైన్ గుండా మురుగునీరు వెళ్లేందుకు పైప్ ను వేశాడు. అనంతరం జి ప్లస్ ఫైవ్ నిర్మాణాన్ని చేపట్టి అద్దెకు ఇచ్చాడు ఈ నిర్మాణంలో పదిమంది కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరికి సంబంధించిన మురుగనీరంతా ఈ పైప్ లైన్ గుండా వెళ్లేందుకు ఇబ్బందులు ఏర్పడుతుండడంతో గతంలో మున్సిపల్ సిబ్బంది రోడ్డు అవతల ఉన్న ప్రధాన డ్రైనేజ్ పైప్ లోకి ఇరువురికి ము రుగునీటి పైపులను కలుపుకునేందుకు అనుమతి ఇచ్చింది . ఇరువురు డ్రైనేజీ నీరు వెళ్లేందుకు పైప్లైన్లను వేసుకున్నారు. కాగా 10 రోజుల క్రితం రాజు గౌడ్ మ్యాన్ హెూల్ ను కూల్చివేసి వేసి మురుగునీరు వెళ్లకుండా చేశాడు. దీంతో మ్యాన్ హెూల్ కూల్చి వేయడంతో మురుగునీరంత కుమ్మరి మోహన్ కుమార్ ఇంట్లోకి చొచ్చుకుపోతోంది. ఈ విషయమై కుమ్మరి మోహన్ కుమార్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశాడు. కానీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు..ఈ విషయంలో ఉన్నతాధికారుల వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కుమ్మరి మోహన్ కుమార్ కోరుతున్నారు.




## నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావాలని దేశ ప్రజల ఆకాంక్ష

### కార్పొరేటర్ సంగీత

చేవెళ్లలో బిజెపి గెలుపు తథ్యం: బిజెపి జిల్లా కార్యదర్శి ఎం కొమురయ్య

అత్తాపూర్ డివిజన్ లో బిజెపి నాయకులు ఇంటింటికి ప్రచారం

రాజేంద్రనగర్, మే 5(ప్రభాత ఉదయం) దేశ ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ముచ్చటగా ప్రధాని కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని బిజెపి ప్రచారానికి ఎక్కడికి వెళ్ళినా విశేష స్పందన లభిస్తుందని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం సంగీత గౌరీ శంకర్ అన్నారు. ఆదివారం అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు శాబాద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా అత్తాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ,మారుతి నగర్, శివాజీ నగర్, బస్తీలలో బిజెపి నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు ఎస్ వెంకటేష్, బిజెపి నాయకులు సనివెల్లి శ్రీపాల్ రెడ్డి, జగన్, సిద్దేశ్వర్ ,రాజు, వెంకటరెడ్డి ,ముఖేష్, శశికాంత్ శర్మ ,ఉమా, సరిత ,విజయలక్ష్మి, గాయత్రి, విజయరావత్, వేణు, శేఖర్, జితేందర్, కిట్టు కిరణ్ ,లవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం

### రంగారెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు కోరని బాలరాజ్

కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

రాజేంద్రనగర్, మే 5(ప్రభాత ఉదయం) చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి విజయం ఖాయమని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కోరని బాలరాజ్ అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ డివిజన్ లో రాజేంద్రనగర్ ,లో బిజెపి కి చెందిన కాంగ్రెస్ పార్టీలో ఎత్తున 200 మంది ఉప్పర్ పల్లి నుండి 50 మంది బిఆర్ యస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు మహిళలు చేరారు. డివిజన్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి సమక్షంలో మాగని మహేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇంచార్జ్ బొంతు రామ్మోహన్, రాజారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ లు కండువా కప్పి బాగా తింటారు. పార్టీలో చేరిన వారిలోజగదీశ్ ,సాయి కిరణ్, దీపక్, రాజేష్, మహేష్ ,దయాకర్, మహేష్, వేణు, రామకృష్ణ ,రాఘవేంద్ర, సాయి, పవన్, మోహన్, అమరేశ్వర్, శివ ,రాజేష్ ,లోహిత్, తేజ, అభి, బాలకృష్ణ, నరేష్, వెంకటేష్ ,శ్రీధర్, సుజాత, వెంకటమ్మ, నర్సమ్మ, యాదమ్మ, ప్రేమ్ చంద్, ఇటిక్యాల రాజు, కృష్ణ, శ్రీనివాస్, నరేష్, కిషోర్ ,మనోజ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాలరాజు, రాజేంద్రనగర్ డివిజన్ కోఆర్డినేటర్ పలుగుచెరువు మహేష్ , వర్రీ లలిత్,అనుముల జాన్ పాల్, చలసాని విష్ణు మూర్తి, రాపోలు సత్తయ్య, రాజేంద్రనగర్ గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్, భారత్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, నారాయణ ముదిరాజ్, బ్లాక్ అధ్యక్షులు ఖాలేద్ ,మహిళా విభాగం బ్లాక్ అధ్యక్షురాలు ఉమా మహేశ్వరి ,మంగళారం శ్రీనివాస్ ,మహేందర్ రెబల్ సాయి ,రఫీ నాగరాజ్ , చెరుకుల రవి ,ఈ శివ మహేందర్, విశాల్ సుభాష్ ,మన్నే రాఘవేందర్ ,రజని, శ్రీనివాస్, గౌనె శ్రీకాంత్ రెడ్డి, పాశం రాజు, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా గెలుపు కోసం బూత్ స్థాయి శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి: డాక్టర్ ప్రేమ్ రాజ్



రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి బూత్ స్థాయి కమిటీల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్



రాజేంద్రనగర్, మే 5(ప్రభాత ఉదయం) చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం బూత్ స్థాయి బిజెపి శ్రేణులు శక్తి వంచన లేకుండా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ప్రేమ్ రాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి పిఎస్ ప్యాలెస్ లో జరిగిన రాజేంద్రనగర్ డివిజన్ బూత్ స్థాయి, శక్తి కేంద్రాల బిజెపి శ్రేణుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ... 13న జరిగే ఎలక్షన్లలో చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలుపు కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్ లో ఈ వారం రోజులు డోర్ టు డోర్ క్యాన్వసింగ్ చేసి కేంద్రంలో నరేంద్ర మోడీని ముచ్చటగా మూడోసారి చేయాలని ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలన్నారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, బిజెపి రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ , డివిజన్ బిజెపి ఎన్నికల ఇంచార్జ్ కొండ గౌతమి రెడ్డి, డి సత్యనారాయణ ముదిరాజ్ , బిజెపి దళిత మోర్చా రాష్ట్ర నాయకులు కోరని సదానందం , రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బాబురావు, డివిజన్ నాయకులు బాలకృష్ణ, గోనె శ్రీకాంత్ రెడ్డి , బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి వనితా రెడ్డి, సప్న ,పద్మ, సరిత, రాహుల్, తుంగ ఇంద్రారెడ్డి మల్లేష్ చారి, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, వేణు, రాజేష్ గౌడ్, సన్నీ, రాజ్ పాల్ రెడ్డి, పవన్, పోలింగ్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్చార్జులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

## సిఐటియు గద్వాల జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 5(ప్రభాత ఉదయం)కార్మిక, ప్రజా వ్యతిరేక మతోన్మాద బిజెపిని ఓడించి లౌకిక కూటమి అయిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన హమాలీల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్ల బిజెపి పాలన కార్మికుల యొక్క నిజ వేతనాలు , ఆదాయాలు తగ్గించివేసిందని అన్నారు. కార్మికుల యొక్క ఆదాయం తగ్గడం వల్ల అప్పుల భారం విపరీతంగా పెరిగిందన్నారు. ఎన్ఎస్ఎస్ఓ నివేదిక ప్రకారము గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి సగటు అప్పు రూ.60 వేల మరియు పట్టణ ప్రాంతాలలో రూ.1.2 లక్షల అప్పు ఉంది అన్నారు. కార్మికుల యొక్క వేతనాలు పెరగకపోవడం వల్ల జీడీపీ లో పొదుపు రేటు 11.5% నుండి 5.1 శాతానికి తగ్గిందని దీని వల్ల పొదుపు రేటు 50 సంవత్సరాల కనిష్ట స్థాయికి చేరిందన్నారు. గడచిన ప్రతి సంవత్సరాల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించకపోవడం,ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేశారని దీనివల్ల కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిరంకుశ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా లౌకిక కూటమి జన ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపునకు సిఐటియు కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగానే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లో ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థి మల్లు రవి గారికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్మికులకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ, రంగన్న, బాలకృష్ణ, మజ్జిగ, ఆంజనేయులు వెంకటేష్ తిరుపతి వీరేష్ మొగిలన్న కళ్యాణ్ ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు గద్వాల జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న శంషాబాద్ నాయకులు

## ఘనంగా ప్రకాష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్ చేసిన మున్సిపల్ చైర్మన్ సుష్మ

శంషాబాద్, మే 5(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం శంషాబాద్ లో ఘనంగా నిర్వహించారు.శంషాబాద్ మునిసిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కూడల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ప్రకాష్ గౌడ్ కుటుంబం సమేతంగా తిరుమల దర్శనానికి వెళ్లడంతో అభిమానులు, పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్తా, శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కౌన్సిలర్లు మేకల వెంకటేష్, ముదిరాజ్, ఇమాంగీర్ ఖాన్,వై. కుమార్,బండి శ్రీకాంత్ యాదవ్, కోనమోల్ల శ్రీనివాస్,తోకల మురళి యాదవ్,పవన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎంలో కారు గుర్తును చూపిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

## ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదు: గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

### తెలంగాణ ఉద్యమ నేత కెసిఆర్ హయంలోనే తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 5(ప్రభాత ఉదయం)ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో జనాలు లేరు అని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలను పూర్తిగా మోసం చేసిందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ర రెడ్డి ఆరోపించారు. ఆదివారం గద్వాల పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ ఈవీఎం లో కారు గుర్తును ఓటర్లకు చూపిస్తూ లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా 9వ వార్డులో రాఘవేంద్రకాలనీలో ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అదే విధంగా 2,3, 6 వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కేసీఆర్‌కు తెలిసినట్టు ఎవరికి తెలియదన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి వంచించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం సన్నగిల్లుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెబుతున్న అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారిని మోసం చేసిందన్నాతు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు రుణమాఫీ లేదు, కళ్యాణ్ లక్ష్మీ లేదు, రైతు బంధు లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రనికి చేసింది ఏమీలేదని, తెలంగాణకు నిధులు ఇవ్వకుండా కేంద్రం నిర్లక్ష్యం చేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలోని గద్వాల పట్టణంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఓటు వేసి వేయించి అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్లు లక్ష్మీనరస్సమ్మ, మురళి, నాగలత రామకృష్ణ శెట్టి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, దౌలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



నడిగడ్డ ఉద్యమనేత రంజిత్ కుమార్‌తో నాగర్ కర్నూల్ బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్

## ప్రధాని నరేంద్ర మోడీతోనే దేశ సమగ్ర అభివృద్ధి

### ఎంపీ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్

### బిజెపికే మా మద్దతు...నడిగడ్డ హక్కుల పోరాట సమితి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 5(ప్రభాత ఉదయం)నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భారత్ ప్రసాద్ కు నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరఫున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు కన్వీనర్ రంజిత్ కుమార్ తెలిపారు. ఆదివారం గద్వాల పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్, బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, అక్కల రమాదేవి, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన బిజెపి తరఫున తాము పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని అందుకోసమే బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ని గెలిపిస్తామని దీమా వ్యక్తం చేశారు. తమ ఉద్యమాలకు బిజెపి పార్టీ మాకు వేదిక అవుతుందని తెలిపారు. ఉద్యమకాలమనుండి తెలంగాణ వచ్చేవరకు ఉస్మానియా యూనివర్సిటీలో భారత్ ప్రసాద్ సుపరిచితుడు అని అన్నారు. తాను గతంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఒక జాతీయ పార్టీకి దరఖాస్తు చేసుకున్నానని అక్కడి శక్తులు తనను రాకుండా అడ్డుకున్నాయని తెలిపారు. బహుజన నాయకత్వం అంటూ బహుజనులనే మోసం చేస్తున్నారని తెలిపారు. బిజెపి పార్టీ నలుగురు బీసీలకు అవకాశం ఇచ్చిందని అందుకు బిజెపికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో యువతకు పెద్దపీట వేశారని తనకు ఎంపీ టికెట్ ఇచ్చి పోటీలో నిలిపారు అని తెలిపారు. తనకు జడ్పీ చైర్మన్ రాకుండా కొన్ని శక్తులు అడ్డుకున్నాయని అందుకే తాను బిజెపి పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రపంచంలో భారత శక్తిని నరేంద్ర మోడీ ముందుకు తీసుకు వచ్చారని బిజెపి 400 సీట్లు గెలిస్తే మూడవసారి మోడీ ప్రధాని అవుతారని తెలిపారు. నడిగడ్డ అభివృద్ధి చెందాలంటే బిజెపి గెలుపుతోనే సాధ్యమని ఆయన అన్నారు.

## మైలార్ దేవుపల్లి డివిజన్‌లో దూసుకుపోతున్న ఇంద్రపాల్ రెడ్డి

### పుంజుకున్న కాంగ్రెస్



ఓటర్లతో మాట్లాడుతున్న కాంగ్రెస్ మైలార్ దేవుపల్లి డివిజన్ ఎన్నికల కో ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్ రెడ్డి

బుద్వేల్, మే5(ప్రభాత ఉదయం): మైలార్ దేవుపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ దూసుకు పోతుంది. గ్రేటర్ లోనే అతి పెద్ద రెండో డివిజన్ అయినా మైలార్ దేవ్ పల్లిలో గత కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తక్కువ ఓట్లు పోలయ్యాయి. దీంతో పార్టీ ఇక్కడ ప్రత్యేక దృష్టి సారించిది. ఈసారి ఎన్నికల బాధ్యతలను ఇంద్రపాల్ రెడ్డికి అప్పగించింది. డివిజన్ లో అత్యధిక ఓట్లు సాధించడమే లక్ష్యంగా ఆయనకు పూర్తి మద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీకి సరైన బలం లేని మైలార్ దేవుపల్లి డివిజన్ లో పాత నాయకులందరినీ ఒక్కతాటికి తేవడంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఉన్న నాయకుల మధ్య విభేదాలు తీవ్రంగా ఉండడంతో వారి మధ్య సయోధ్య కుదిరించడంలో సామ ఇంద్రపాల్ రెడ్డి సఫలమయ్యారు. దీంతో గత వారం రోజులుగా భారాస ముఖ్య నాయకులు అంతా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కట్టారు. కాంగ్రెస్ లోకి వస్తున్న నాయకులందరినీ ప్రత్యేకంగా ఆహ్వానిస్తూ వారికి తగిన గౌరవాన్ని ఇస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఇంద్రపాల్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. పార్టీలో కొత్త , పాత అనే తేడా లేకుండా నాయకులందరి మధ్య సఖ్యతను పెంచుతూ డివిజన్ లోని అన్ని బస్తీలలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. దీంతో ఈసారి మైలార్దేవ్పల్లి డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకొని మొదటి స్థానానికి వచ్చింది. గతంలో బారాస భాజపా మధ్య ఉన్న పోటీ కాస్త ఇప్పుడు కాంగ్రెస్ భాజాపా మధ్య నెలకొంది. కాంగ్రెస్ ప్రస్తుతం అధికారంలో ఉండడంతో స్థానికంగా ప్రజలు కూడా కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో స్థిరపడిన వేలాది మంది కార్మికులు ఇక్కడ అధికంగా ఉంటారు. తమ సమస్యలు పరిష్కారం కావాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని స్థానికులు భావిస్తున్నారు. ఈ కారణంగా కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకొని మొదటి స్థానానికి వచ్చింది. అనూహ్యంగా పుంజుకున్న కాంగ్రెస్ ను ఎదురుకోవడానికి భారాస, భాజపాలు చెమటోడ్చాల్సి వస్తుంది. ఇది ఇలాగే కొనసాగితే అధికార పార్టీ కాంగ్రెస్ మైలార్ దేవుపల్లి తో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం లోనే అత్యధిక మెజార్టీ సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.



ఇంటింటికి ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నేత కొలన్ సుభాష్ రెడ్డి

## ఉద్యమ నేత కేసిఆర్‌కు మద్దతు ఇవ్వండి

### పుటం పురుషోత్తం రావు

### హైదర్ గూడలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న పుట్టం పురుషోత్తం రావు, కోలన్ సుభాష్ రెడ్డి

రాజేంద్రనగర్, మే 5(ప్రభాత ఉదయం) పోరాడి సాధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత కేసిఆర్ ను ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు తెలిపి గెలిపించాలని భారత్ రాష్ట్ర సమితి చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ పుటం పురుషోత్తమరావు ప్రజలను కోరారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడలో సర్కిల్ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి తో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంటు బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా టిఆర్ఎస్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఐదు నెలల్లోనే విఫలమైందని ఆయన ఆరోపించారు కేసీఆర్ నాయకత్వంలో గత పదేళ్లలో ప్రజలకు సంపూర్ణమైన రాష్ట్ర ప్రగతి, అట్టడుగు వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో హరినాథ్, చేట్టి గారి నరేందర్, చెన్నయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి , రాహుల్ గాంధీ

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 5(ప్రభాత ఉదయం): ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి చౌరస్తా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన కాంగ్రెస్ జన జాతర సభకు హాజరైనటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ సభ ముగిసిన అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డిని పలకరిస్తూ ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం కృషి చేయాలని వారికి సూచించినట్లు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఇలాగే పార్టీ కొరకు కృషి చేయండి కాంగ్రెస్ పార్టీ నుంచి మీకు సహాయ సహకారాలు అందిస్తాను అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మల్లు రవికి భారీ మెజార్టీతో గెలిపించాలని , జన జాతర సభకు పెద్ద ఎత్తున ప్రజలతో తరలినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఎల్లప్పుడూ అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ నుంచి మంచి పదవి ఇస్తారని హామీ ఇవ్వడం జరిగింది.



రాహుల్ గాంధీకి నమస్కరిస్తున్న బండ్ల చంద్రశేఖర్ రెడ్డి

## ఫెలో ఆఫ్ ఏసియన్ పసిఫిక్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ డిగ్రీ పొందిన డాక్టర్ హనుమంత రెడ్డి

శంషాబాద్, మే 5( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలంలోని శంకరాపురం గ్రామానికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి కి దుబాయ్ కి చెందిన పసిఫిక్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ - ఎమిరేట్స్ కార్డియాక్ సొసైటీ కాన్ఫరెన్స్ 20 24 అవార్డును ప్రధానం చేసింది. బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రిలో కార్డియాలజిస్ట్ గా సేవలు అందిస్తున్న డాక్టర్ హనుమంత రెడ్డి ఏపీ ఎస్సీ 20 24 కోసం డాక్టర్ వేల్ అల్ మొ హమీద్ గ్రాంట్ అవార్డుకు ఎంపికయ్యారు. దుబాయిలో జరిగిన యంగ్ కార్డియాలజీ సెషన్ కు ఆయన భారతదేశం నుండి చైర్పర్సన్ గా ప్రాతినిధ్యం వహించారు. ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల డాక్టర్ హనుమంత రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మనదేశంలోని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఈ అవార్డు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.





## పాలమూరు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వంశీ చంద్ రెడ్డికి మద్దతుగా ఈర్లదిన్నెలో ఇంటింటికి ప్రచారం

### భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాం: సీనియర్ నాయకులు మేకల వసంత్ రెడ్డి

అమరచింత, మే5(ప్రభాత ఉదయం) పాలమూరులో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని అమరచింత మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల వసంత రెడ్డి అన్నారు. ఆదివారం అమర చింత మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో సీనియర్ నాయకులు మేకల రంగనాథ్, మేకల వెంకట్ రెడ్డి, మేకల అంజిరెడ్డి లతో కలిసి ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి డాక్టర్ వంశీచంద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రతి అర్హులైన వారికి అందజేయడం ఎంత పాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తారన్నారు. జూరాల ప్రాజెక్టు ముంపు గ్రామాలు కాంగ్రెస్ నాయకులు ఘనమైన అభివృద్ధి సాధించాయన్నారు భూములు కోల్పోయిన నిర్వాసితులకు నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. మాజీ ఎంపీ, రాష్ట్ర ఢిల్లీ ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, జలంధర్ రెడ్డి ల నాయకత్వంలో మక్తల్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి జరుగుతుందని ప్రజల వివరించారు. ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు.



ఈర్లదిన్నెలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## పాలమూరు ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపు ఖాయం

### అమరచింత ఎంపీపీ చుక్క మాలతి రాకేష్ రెడ్డి

### ఈర్లదిన్నెలో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

అమరచింత, మే5(ప్రభాత ఉదయం) మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అని అమరచింత ఎంపీపీ చుక్క మాలతీరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చుక్క వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం అమచింత మండల ఈర్లదిన్నె గ్రామంలో ఎంపీపీ చుక్క మాలతీరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చుక్క వెంకట్ రెడ్డి తదితరులు శ్రేణుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీపీ డాక్టర్ మాలతి రెడ్డి మాట్లాడుతూ... మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి గెలుపు తధ్యమని అన్నారు. ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు ఎక్కడికి వెళ్లినా ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఈ నెల 13న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుకు ఓటు వేసి వంశీచంద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది పేద మధ్యతరగతి ప్రజలకు అనువైన ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పాలన అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా పూర్వ వైభవం సంతరించుకుందని కాంగ్రెస్ విజయాన్ని ఎవరు ఆపలేరని అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి ఓటేస్తే ప్రగతికి శాపంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చుక్క చిన్న ఆశిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.



ఈర్లదిన్నెలో ఓటర్ల చేత హస్తం గుర్తు చూపిస్తూ ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్ చుక్కా చిన్న ఆశి రెడ్డి





ఓటర్లకు కాంగ్రెస్ గుర్తు ను వివరిస్తున్న సింగల్ విండో డైరెక్టర్ చుక్క వెంకట్ రెడ్డి

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.